శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో శృంగేరి శారదా పీఠం జగద్గురువులు

బుచ్చి డిసెంబర్ 1 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విద్యరణ్య భారతీస్వామిజీ శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపాయ్జుల గిరికృష్ణా ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతించారు. శ్రీలక్ష్మీగణపతిస్వామివారికి, శ్రీమల్లికార్జునస్వామి వారికి, శ్రీనుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీకామాక్షితాయికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. తదుపరి అతిథులను శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

వైభవోపేతంగా ప్రారంభమైన కార్తీకమాస లక్ష దీపోత్సవాలు

నెల్లూరు,డిసెంబరు1 ప్రభాతవార్త-విద్య వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక విఆర్‌సి మైదానంలో కార్తీకమాస లక్షదీపోత్సవ వేడుకలు వైభవోపేతంగా ప్రారంభమైయాయి. వైకాపా జిల్లా అధ్యక్షులు , ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడీ బిళ్ళ స్థానిక సలహామండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గణపతి పూజతో దీపోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. తొలుత వీఆర్‌సి మైదానానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గోపూజ నిర్వహించి తేమ పండితుల మంత్రోచార్చరణల మద్య గణపతి పూజ, శ్రీ వైద్యనాద్ మహాశివుని వివలింగ ప్రతిష్ట, కృష్ణభగవాన్ విగ్రహ ప్రతిష్ట, కలశస్థాన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు గత 8 సంవత్సరాలుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్యదీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఒక్కో సారి ఒక్కో విశేషంతోఈ దీపోత్సవాన్ని నిర్వహించటం జరిగిందని, ఈ ఏడు వైద్యనాద్ ఆలయ నమూనా, ఉడిపి శ్రీకృష్ణ భగవాన్ ఆలయాన్ని నమూనాల్లో రూపొందించటం జరిగిందన్నారు. మూడురోజులు ఈ దీపోత్సవాన్ని నిర్వహించేలా ఏర్పాటుచేశామని ,జిల్లాలోని అందరూ ఈ దీపోత్సవంలో భాగస్వాములై పరమేశ్వరుని కరుణా కటాక్షాలకు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కాంరెడ్డి రవీంద్రారెడ్డి, కమిటీ సభ్యులు కంజర్ల భాస్కర్‌శర్మ, వెంకట ప్రభాకర్, గంధం సునీల్, విజయసారధి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పభక్తుల సేవలో తహిసీల్దార్

జలదంకి,డిశంబర్1,ప్రభాతవార్త:జలదంకిలో తహసిల్‌దార్‌గ పనిచేసిన శీతామహాలక్ష్మి అయ్యప్పస్వాముల సేవలో తరించారు.శుక్రవారం జలదంకికి విచ్చేసి మద్యాహ్నావేళ స్వాములందరికి బిక్ష ఏర్పాటుచేసి తన భక్తిని చాటుకున్నారు.ప్రతిఏడాది మాలధరించిన స్వాములకు వనభోనజాలు ఏర్పాటుచేసి గురుస్వాముల దీవెనలు తీసుకొని ఆద్యాత్మికతను చాటుకుంటారు.ఈక్రమంలో ముందుగ సమాచారమందించి సేవచేసే భాగ్యం కల్పించాలని కోరింది.దీంతో స్వాములు అంగీకారం తెలపారు.ఈసందర్భంగ స్తానిక జానకీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆమె ప్రత్యేకపూజలు చేసింది.ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్‌శర్మగోత్రనామాలతో అభిషేకాలుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ ప్రాంగణంలో స్వాములందరు భజనకార్యక్రమం చేపట్టారు.అయ్యప్పస్వామి ప్రత్యేకగీతికలతో అందరిని తన్మయత్నంలో ముంచిన స్వాములు శరణుఘోష,క్షమాపణలు వేడుకున్న అనంతరం బిక్షకు ఉపక్రమించారు.ఈసందర్భంగ తహసిల్‌దార్ అందరికి స్వయంగ భోజనం వడ్డించి అన్నదాన ప్రభువుగ శ్లాఘింపబడింది.ప్రతి స్వామికి పాదపూజచేసి వారి అశీర్వాదాలు తీసుకొని తరించింది.ఈఆద్యాత్మిక కార్యక్రమంలో ఆమె కుటుంభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.25 కోట్ల విలువ గల సెల్‌ఫోన్లను చేధించిన పోలీసులు

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త జిల్లాలో దొంగిలించబడిన సెల్‌ఫోన్లను చేదించినట్లు, రూ.1.25 కోట్ల విలువ గల 500 సెల్‌ఫోన్లను చేదించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చేదించిన సెల్‌ఫోన్లను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి స్థానిక కార్యాలయంలో పోగొట్టుకున్న బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఐదు విడుదలలో సుమారు 4.35 కోట్ల విలువ గల 1720 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేసినట్లు, అందేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సుమారు 7 లక్షల విలువ గల 35 మొబైల్స్ బాధితులకు అందజేసినట్లు చెప్పారు. సరైన బిల్లులు లేని కొత్త/సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్స్ ఎవరు కొనవద్దని ప్రజలకు సూచించారు. పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేస్తూ పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి అందజేయడం హంట్ సేవల ప్రధాన ధ్యేయమన్నారు. మొబైల్ హంట్ సేవలను ఒక్క మెసేజ్‌తో స్పందించి నెల్లూరు పోలీసులు రికవరి మొదలు పెట్టారన్నారు. జిల్లా ప్రజలకు మొబైల్ హంట్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మొబైల్ ఫోన్ల రికవరిలో శ్రమించిన సైబర్ క్రమ్ అనాలిసిస్ బృందాన్ని, పోలీసు స్టేషన్ పరిధిలోని సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అదే విధంగా ఎవరైనా సదరు వాట్సాప్ యాప్‌ను మిస్యూస్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వారు ముందుగా మొబైల్ నెంబరు 9154305600 కు వాట్సప్ ద్వారా ఒక మెసేజ్‌ను పంపాలన్నారు. వెనువెంటనే ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా పోలీసు పేరున వివరాల కోసం పంపిన లింక్ వస్తుందన్నారు. దానిని క్లిక్ చేస్తే గూగుల్ ఫారం ఓపెన్ అవుతుందని, వివరాలను పూరించాలన్నారు. వివరాలు పంపిన వెంటనే కంప్లైంట్ లాడ్జి అవుతుందన్నారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ నందు కూడా ఫిర్యాదు చేస్తే చోరీ/మిస్ అయిన సెల్‌ఫోన్లను రికవరి చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. మీ వివరాలు ఆధారంగా మీ మొబైల్‌ని గుర్తించి మీ మొబైల్ దొరికిన తరువాత మీకు ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు.

లారీని ఢీకొని వ్యక్తి మృతి

కావలి రూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త ముసునూరుకు చెందిన బొడ్డు సురేష్(35) తన స్నేహితుడు చెంచయ్యతో కలిసి మోటార్‌సైకిల్ వెళ్తూ ఎదురుగా వస్తున్న లారీని రాంగ్ రూట్‌లో వెళ్లి ఢొకొట్టాడుబొడ్డు సురేష్ మృతి చెందాడు. కావలి రూరల్ పోలీసుల కథనం.. బొడ్డు సురేష్ అతని స్నేహితుడు చెంచయ్యతో కలిసి శుక్రవారం టివిఎస్ ఎక్స్ ఎల్ మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా మా గార్మెంట్స్ ఎదురుగా జాతీయ రహదారిపై నెల్లూరు నుండి వస్తున్న లారీని రాంగ్ రూట్‌లో వెళ్లి ఢీకొట్టాడు. బొడ్డు సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. చెంచయ్యకు బలమైన గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని కావలి రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ సుమన్‌లు పరిశీలించి చెంచయ్యనుకావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. బొడ్డు సురేష్ మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

సర్వేపల్లిలో సోమిరెడ్డికి టికెట్ డౌటే

పొదలకూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త వరుసగా ఓడిపోతు రికార్డులకు ఎక్కుతున్న సోమిరెడ్డి గురించి అన్ని సర్వేలలో ఓటమి తప్పదని మరోవైపు వార్తలు వెలువడడంతో ప్రస్తుతం సోమిరెడ్డి ప్రెష్‌టేషన్‌లో ఉన్నాడని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తహసిల్దారు వారి కార్యలయంలో శుక్రవారం రెవిన్యూ సమస్యల పరిష్కారం కార్యక్రమంలో పాల్గొన సందర్భంగా ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతు ప్రస్తుతం సోమిరెడ్డి అయోమయం గందరగోళం పరిస్థితిలో ఉన్నాడని జరగనున్న ఎన్నికలలో టికెట్ రావడం డౌటే నని దీంతో ఎం చేయాలో పాలుపోని పరిస్థితిలో ఏమి మాట్లాడుతున్నాడో కూడా అర్థం కాక పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్నాడని ఆయన ఎద్దేవ చేశారు. ఇటీవల చలో సైదాపురం అంటు నాయకుల్ని వెంటబెట్టుకొని సైదాపురం వెళ్లి అ క్రమక్వార్జి తరలింపు అంటు గగ్గోలు పెట్టాడని ఆరాత్రికే ముడుపులు కాంట్రాక్టర్ దగ్గర నుండి తీసుకొని బేరసారాలతో సంతృప్తి చెందాడని, మరోక మైనింగ్,ఇసుక అంటు మరో వివాదానికి తెరలేపి తిరుపతికి వెళ్లి మైనింగ్ అధికారులను బెదిరించాడు.అయిన్పటికి ఆమైనింగ్ కాంట్రాక్టర్ సోమిరెడ్డి చెంతకు చేరకపోవడంతో రెండు రోజులు అరిచాడని మరలా ముడుపులు అందాయని దీంతో నిశ్శబ్దంగా ఉండిపోయాడని తదుపరి పొదలకూరు మండలంలో మరో ప్రాంతానికి వెళ్లి రచ్చచేశాడని ఆ కాంట్రాక్టర్ లెక్క చేయకపోవడంతో విలేఖర్ల సమావేశాలు పెడుతు ముడుపులకు ఆశిస్తున్నాడని గాటుగా విమర్శించారు. అలాగే సర్వేపల్లిలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన అడ్డుకోలేడని ఎప్పుడు జరగని అభివృద్ధి పదకంలో సర్వేపల్లి దూసుకొనిపోతుందని సోమిరెడ్డి ఉడత బెదిరింపులకు ఎవ్వరు భయపడరని,సోమిరెడ్డి నోరుతెరిస్తే అవినీతి కంపు అని గతంలో ముడుపులకు అలవాటుపడిన సోమిరెడ్డి ఆస్వభావాన్ని వదలుకోలేకపోతున్నాడని ఆయన తీరు మారదని సర్వేపల్లిలో 5 సారి కూడా పరాజయం పొందేందుకు ఆయన సిద్ధంగా ఉండాలని కాకాణి విమర్శించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిదులు,వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెలవులు రద్దు.. విధులు నిర్వహించాల్సిందే

నెల్లూరు నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది పెట్టుకున్న సెలవులను రద్దు చేశామని, వారి వారి విధులను ప్రతిఒక్కరు నిర్వహించాల్సిందేనని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ ఆదేశించారు. శుక్రవారం విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీరు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ అధికారులతో విజయన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, వాయుగుండంగా మారిందని, అది తీవ్రతరం దాల్చి ఎల్లుండికి తుఫానుగా మారే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రతి ఉద్యోగి సెలవులు పెట్టి ఉంటే వెంటనే విధుల్లోకి రావాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు వారి వారి హెడ్‌క్యార్టర్‌లో ఉండాలని ఆయన ఆదేశించారు. సెలవులు కూడా రద్దు చేసినట్లు విజయన్ తెలిపారు. రైతులకు ఎవరూ కూడా తడిచేత్తో మోటార్లను తాకవద్దని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో సీనియర్ అకౌంట్స్ అధికారి మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెక్నికల్ బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సురేష్‌బాబు, అసిస్టెంట్ ఇంజనీర్లు కల్పన, నరసింహరావులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యం

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా భావించి పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీలను స్వయంగా స్వీకరించి సమగ్రంగా విని, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాఖాపరమైన, ఆరోగ్యపరమైన సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించి, అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే పరిష్కారం నిమిత్తం, తగిన సూచనలు చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసు వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిజర్షన్ నుండి విధులకు తీసుకోవడం, ప్రమోషన్, బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, డిప్యుటేషన్, కోఆపరేటీవ్, భద్రత, హౌసింగ్ లోను సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధిత అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేదగాయత్రిఅయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

వింజమూరు,డిసెంబర్1,ప్రభాతవార్త : వింజమూరులోని మద్దూరు పాపిరెడ్డి నగర్‌లో శ్రీవేదగాయత్రీదేవి అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప భక్తులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎల్.వి.సీతారామయ్య -నాగలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప భక్తులకు నెలరోజులు అన్నదాన కార్యక్రమాలను ఉభయకర్తలు నిర్వహిస్తుంటారు. ఎల్‌విసీతారామయ్య కుటుంబ సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎల్.వి.కార్తీక్ శ్రీనివాస్, బాలత్రిపురసుందరి, యశస్విని , గురుస్వామి రామకృష్ణారెడ్డి, రమణయ్య, ఎం.నారాయణరెడ్డి , అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. .

దళిత ద్రోహి జగన్

నెల్లూరు డిసెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం ఎస్సీ, ఎస్టీ, బిసీలు తమ బిడ్డలని చెప్పుకుంటూ దళితులను హత్యలు గావించి, జైళ్ళకు పంపిస్తున్న ద్రోహి జగన్ అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజులు ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని మినిబైపాస్‌రోడ్డులో ఉన్న జిపిఆర్ కళ్యాణమండపంలో జరిగిన దళిత శంఖారావం సభకు ముఖ్యఅతిథులుగా సోమిరెడ్డి, రాజుల ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాటినుండి ఎస్సీ, ఎస్సీ, బిసీ సామాజికవర్గాల వారితోపాటు రెడ్డిలతో సహాతో ఎంతోమందిని జైళ్ళకు పంపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ ఎవరని జైలుకు పంపాలన్నా, అక్కడ కూడా జగన్‌మోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవి సుబ్బారెడ్డిలేనన్నారు. జగన్‌కి ఇక లేదని, ఓట్లేసి గెలిపించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరిపై ఈ ప్రభుత్వం కక్ష కట్టిందని విమర్శించారు.దేశచరిత్రలో ఇంత దుర్మార్గపు పరిపాలన ఇప్పటివరకు కూడా లేదన్నారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో 5ఏళ్ళు తాను ఉద్యమాలు చేస్తే ఒక్క కేసు కూడా లేదని, ఈ మహానుభావుడు నేడు నాపై 9కేసులు నమోదు చేశారని సోమిరెడ్డి పేర్కొన్నారు. నిన్న, మొన్న చంద్రమోహన్‌రెడ్డిని ఎలా అరెస్టు చేయాలని సమావేశం నిర్వహించినట్లు తెలిసిందని సోమిరెడ్డి తెలిపారు. మంత్రి నియోజకవర్గంలో ఆయన తొత్తులైన పోలీసులతో కలిసి చెట్టుకు కందుకూరు నారాయణని రెండు వేల రూపాయలు కోసం వైసీపీకి చెందిన ఇసుకబట్టి యజమాని అప్పు తీసుకుంటే అతన్ని దారుణంగా హత్య గావించి చెట్టుకు ఉరి తీసిన దుర్మార్గులన్నారు. పోలీసు కరిముల్లా కరోనా సమయంలో ఇద్దరు ముస్లింలను కొట్టి చంపేస్తే వారికి దిక్కేలేకుండా పోయిందన్నారు. ఉదయగిరి నారాయణని 40మంది పోలీసులు ఛాతి, మర్మాంగాల మీద కొట్టి చంపేస్తే దానికి ఎలాంటి చర్యలు లేవన్నారు. కర్నూలులో పోస్టుమార్టం రిపోర్టుని మార్చేశాడని సస్పెండ్ చేసిన హెచ్‌ఓడిని ఇప్పుడు నెల్లూరులో పెట్టారని దుయ్యబట్టారు. నారాయణ శవం కాలిపోయిందని నిర్ధారణ అయిన తరువాత రోజు ఆయనకి లక్షలు ముట్టచెప్పి పోస్టుమారం రిపోర్టు మార్చి ఆత్మహత్యగా రాయించిన ఘనులు వైసీపీ నేతలన్నారు. కావలి, మర్రిపాడులలో హత్యలు జరిగితే పోలీసులు ఇప్పటివరకు హత్యలు చేయించిన, హత్యలకు ప్రేరేపించిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఒక మంత్రి నియోజకవర్గంలో ఇద్దరు ముస్లింలు, గిరిజనుడు ఇలా నలుగురుని చంపేస్తే మంత్రికి ఇన్ని జరుగుతున్న చీమకుట్టినైనా లేదన్నారు. డిల్లీలోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఈ జిల్లాకి రావడంతో దళితులపై దాడులకు తగ్గాయని ఎంఎస్ రాజు అన్నారు. వీటిపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్షన్ ఇస్తే కాని అధికారులు నారాయణ భార్యకి నష్టపరిహారాన్ని చెల్లించారన్నారు. ఈ రాష్ట్రంలో కులమతాలను పట్టించుకోని పార్టీయేదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని రాజు పేర్కొనారు. వైసీపీ ఎస్సీ కార్పొరేషన్‌ను కేవలం బోర్టులకే పరిమితం చేసిందన్నారు, టీడీపీ హయాంలో ఎస్సీలకోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసిందని రాజు విమర్శించాడు. దళితులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేస్తూ, మరోవైపు సామాజిక సాధికార యాత్ర అంటూ వైసీపీ నేతలు దళిత నేతలను మోసం చేస్తున్నారని ఎంఎస్ ధ్వజమెత్తాడు. రాష్ట్రంలో ఎక్కడ సమావేశాలు జరిగినా దానికి అధ్యక్షత వహించేది దళితుడైన వర్ల రామయ్య అని అన్నారు. ఎమ్మార్వో మంత్రి ఆదేశాలతో దళితులు సాగుచేసుకుంటున్న భూములను, మంత్రి అనుచరులకి అందించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగి అయిఉండి అసైన్డ్‌భూములకు సంతకాలు పెట్టడం దారుణమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 3,300 ఎకరాలు ఇచ్చామని, అందులో మంత్రి మామకి కొంత పొలం, ఇన్‌కమ్‌టాక్స్ కట్టే ఒకాయనకి కొంత పొలం దారదత్తం చేశారని ఆరోపించారు. మిగతా భూమిని జిల్లాలో పలు నియోజకవర్గాల్లో ఇచ్చామని చెప్పడం జాయింట్ కలెక్టర్‌కి సిగ్గుగా లేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ హయాంలో 70వేల ఎకరాలు డికేటి భూములను పేదలకు ఒక్క చిన్న ఆరోపణ కూడా లేకుండా అందించామన్నారు. పేదల విషయంలో దోపిడీ జరిగితే తాటతీస్తామని, అధికారులనైనా వదిలే ప్రసక్తేలేదని వారు హెచ్చరించారు. అందరు ఐకమత్యంగా ఉండి, మీకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు జిల్లా నాయకులు దృష్టికి తీసుకోయి పరిష్కరించుకోవాలని వారు సూచించారు. అవసరమైతే రాష్ట్ర నాయకులమంతా కలిసికట్టుగా ఆ సమస్య పరిష్కారం అయ్యేదాకా పోరాడతామని వారు హామీ ఇచ్చారు. ఎంఎస్ రాజుతో దళితులకు రాష్ట్రంలో గౌరవం పెరిగిందని సోమిరెడ్డి రాజుని కొనియాడారు. రాష్ట్ర నాయకుడిగా ఒక దళితుడ్ని పదవిలో కూర్చోపెట్టిన రాజకీయ దిగ్గజం చంద్రబాబునాయుడని చంద్రమోహన్‌రెడ్డి వివరించాడు. బాలయోగిని కూడా స్పీకర్‌ని చేసి అద్భుతమైన పదవిని ఇచ్చిన ఘనుడు చంద్రబాబన్నారు. దళితుల్లో ఎవరైతే నష్టపోయి, ఇబ్బందులు గురికాబడి, హత్యలకు గురైన కుటుంబాలను సైతం ఆదుకుంటామని, మరో నాలుగునెలల్లో మనపార్టీ అధికారంలోకి రానుందని, చంద్రబాబు సీఎం ఖావడం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. గూడూరు మాజీఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దావా పెంచలరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, జిల్లా మహిళాధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, నావూరు శైలేంద్రబాబు, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, కువ్వారపు నాగేశ్వరరావు, ఎంబేటి మైకేల్, నెల్లూరు ఎస్సీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు శ్రీపతిబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి ధారా విజయ్:బాబు, కనపర్తి గంగాధర్, కిషోర్, బట్టల రాము, జగన్, తదితరులు పాల్గొన్నారు.

అమరావతి పాఠశాలలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

పొదలకూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త పట్టణంలోని అమరావతి పాఠశాలలో శుక్రవారం ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుతపాఠశాలలో విద్యార్థులలో సమావేశం ఏర్పరచి ఎయిడ్స్ వ్యాధి మరియు హెచ్ఐవి గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైరస్ మరియు ఎయిడ్స్ రోగులతో స్నేహపూర్వకంగా ఉండేలా వారిని ప్రోత్సహించి తద్వారా కొత్త ఆరోగ్య కరమైన ఎయిడ్స్ రహిత సమాజాన్ని నేర్మించడంలో విద్యార్థులందరు బాగస్వాములు కావాలని పాఠశాల కరస్పాండెంట్ సురేష్ కోరారు.ఉపాధ్యాయులు పిల్లలందరి చేత ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.

జగనన్న శాశ్వత భూహక్కు కార్యక్రమం

ఉదయగిరి, డిశంబర్1, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని ఆల్కైర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వైయస్సార్ శాశ్వత భూహక్కు,భూరక్ష పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి సీతారామపురం నుండి రైతులు,వైసీపీ కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అసైన్‌మెంట్ భూములపై శాశ్వత భూహక్కు కల్పించే దృవీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.265మంది రైతులకు గాను 340ఎకరాల భూహక్కు పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు.జగనన్న పాలనలో ప్రతి పథకం వెనుక ప్రజలకు మేలు చేకూరే ఆలోచన ఉందని అందుకనే జగనన్న సురక్ష కానీ,పిల్లలకు విద్య విషయంలో గానీ రెవెన్యూ పరంగా ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు పంచడం మొదలైన పథకాలు ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధానాలని తెలిపారు.ఎన్నో ఎళ్లుగా భూహక్కుల కోసం సమస్యలు తీరక ఇబ్బంది పడుతున్న రైతులకు జగనన్న భూరక్ష పథకం ద్వారా క్రిస్మస్,సంక్రాంతి పండుగల కంటే పండుగ వాతావరణం రైతులకు ముందుగానే అందిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయే పథకాల ద్వారా ఆయన శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండబోతున్నారని ఈ విధమైన పరిపాలన ఏ ముఖ్యమంత్రి అందించలేరని అందుకే రాబోనే 2024ఎన్నికల్లో ఆయనను ముఖ్యమంత్రిని చేసుకునే అవకాశాన్ని మనం ఒదులుకోకూదని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆయనను వైసీపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి,రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు అక్కి భాస్కర్‌రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ సీఎమ్ ఓబుల్‌రెడ్డి,జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్,జడ్పిటిసి సభ్యులు మోడి రామాంజనేయులు, సీతారాంపురం మండల కన్వీనర్ సుబ్బారెడ్డి,కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి,విఆర్వో వెంకట్,విల్లుపాటి వెంకటేశ్వర్లు,స్వప్న,గొల్లపల్లి కల్పన తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంపల్లిలో సంజీవిని ఆరోగ్య రథం

ఉదయగిరి,డిశంబర్1,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి పంచాయతీ సచివాలయం వద్ద సంజీవినీ ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్లచారటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన గడ్డఅయిన ఉదయగిని నియోజకవర్గ ప్రజల కోసం తమ కాకర్ల ట్రస్ట్ ద్వారా అందిస్తున్న పథకాలు పేదప్రజలకు మరింత చేరువుగా అందాలని ఆయన ఆకాంక్షించారు. తమ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా,ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ట్రస్ట్ ద్వారా వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో అన్నాక్యాంటిన్ ద్వారా 5రూ భోజనం,ఉచిత వృత్తి విద్యా శిక్షణ,టైలరింగ్,బ్యూటీషియన్,కార్ డ్రైవింగ్ కోర్సులు పేదప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.అంతే కాకుండా ఇప్పటివరకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు పెళ్లికానుక,చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు లాంటివి చేస్తున్నామని నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న అభిమానానికి తమ సేవలను మరింత విస్తృత పరుస్తామని తెలిపారు.కృష్ణంపల్లి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య సేవలలో దాదాపుగా 170మంది గ్రామస్తులు పాల్గొన్నారని వారందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కిరణ్,జల్సా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

అయోధ్యరాముని అక్షింతలు ఊరేగింపు

ఉదయగిరి,డిశంబర్1,ప్రభాతవార్త ఉదయ గిరిలోని బాలాజీనగర్‌లో అయోధ్యరాముని అక్షిం తల ఊరేగింపు నిర్వహించారు.శ్రీరామ జన్మ భూమి తీర్థక్షేత్ర కమిటి ఆధ్వర్యంలో ఉదయగిరి పట్టణ వాసులు,రామ భక్తులు ఊరేగింపుగా అక్షింతలను పట్టణంలోని శివాలయానికి చేర్చా రు.అయోధ్యలోని రామ మందిరం ప్రాణప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు.జనవరి 22వ తేదీ 2024న అక్షింతలను ఉదయగిరిలోని అన్ని గ్రామాలకు చేర్చి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.అయోధ్యరాముని అక్షింతలు ఉదయగిరికి చేరవడంపై రామభక్తులు హర్షం వ్యక్తం చేశారు.

అవగాహనతో ఎయిడ్స్ తగ్గుముఖం

నెల్లూరు డిసెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం ప్రజలకు అవగహన కల్పిస్తుండడంతో ఎయిడ్స్ చాలావరకు నియంత్రణలోకి వచ్చిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నగరంలోని గాంధీబొమ్మ కూడలి నుండి డీఎంహెచ్ఓ పెంచలయ్య ఆధ్వర్యంలో విఆర్సీ కూడలి వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం టౌన్‌హాల్‌లో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి వాటి పాల్గొన్నారు. జడ్జి వాణి, పెంచలయ్య, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి గణాంకాల నివేదిక సమర్పించి జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు చేస్తారన్నారు. పాజిటివ్ ఉన్నవారికి ఏఆర్‌టి కేంద్రాల్లో ఉచితంగా మందులు ఇస్తారని, వారి వివరాలను సైతం గోప్యంగా ఉంచుతారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం చేస్తున్న అవగాహనతో ఎంతో హెచ్ఐవి బారినపడే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందంటే అది అవగాహన ద్వారా సాధ్యం అవుతోందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి కాదన్నారు. ఈ కార్యక్రమంలో తదుపరి జిల్లాలో ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలకు జ్ఞాపికలు, ప్రశంసపత్రాలను అందచేశారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలు, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డిని గెలిపించండి

నెల్లూరు డిసెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించండని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజను లేక్‌వ్యూ కాలనీకి చెందిన స్థానిక మహిళలు గిరిధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావాలని, చంద్రబాబుని సీఎం చేయాలని కోరుకుంటున్నారన్నారే, పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి తమ నుంచి ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు, షంషుద్దీన్, కుమార్‌రాజా, లక్ష్మిరెడ్డి, చిన్నమస్తాన్, మాముడూరు ప్రసాద్, అంకోష్‌నాయుడు, చీపినాపి రవి, తూమాటి మునిరెడ్డి, గిరీష్‌కుమార్, కార్తీక్, శైలజ, మల్లిక, పావని, షమీమ్, దీపిక, ఎన్ శైలజ, మస్తానమ్మ, మల్లేశ్వరి, మాసంబి, జమీల, నూర్జహాన్, అరుణ, మాబులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి

ముత్తుకూరు,డిశంబర్1,ప్రభాతవార్త నేటి నుండి మూడు రోజులపాటు మండలంలో ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిశంబర్ 2,3 తేదీల్లో బిఎల్వోలు ఆయా పోలింగ్ బూత్ కేంద్రాల్లో ఉంటారని 18ఏళ్లు పైబడిన వారు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవచ్చునన్నారు.అలాగే గ్రామంలో తొలగించాల్సిన ఓట్లు ఏమైనా ఉంటే ఫామ్ సెవెన్ ద్వారా అభ్యంతరాలు తెలుపాలన్నారు.అలాగే ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లయితే వారు అక్కడకు ఓటును బదిలీ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆడుదాం- ఆంధ్రపై అవగాహన

కలువాయి డిసెంబర్ 1 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంపై జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజక్టు కో ఆర్డినేటర్ కలువాయి మండలం ఆడు దాం-ఆంధ్ర ఇన్‌చార్జి ఉషారాణి సూచనల మేరకు శుక్రవారం జిల్లా సమగ్రశిక్ష విద్య,విషయక, పర్యవేక్షణాధికారి జి. సుధీర్‌బాబు మండలంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చీమా నాపి, కుల్లూరు,కలువాయి, సచివాలయాలలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంలో వివిధ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు,ప్రేక్షకుల ఆన్‌లైన్ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి, పంచాయితీ కార్యదర్శులకు సూచించారు.అనంతరం శ్రీశివసాయి కళాశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు ఆడుదాం-ఆంధ్ర పోర్టల్‌లో ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అనే విషయం పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ అధికారి ఎ.ప్రసాద్,ఎంఇఒ -2 శేషగిరిరావు,శివసాయి కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర, సిఆర్ఎంటిఎస్ నాగేశ్వరరావు,మహేశ్వర్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌పై అవగాహన

తోటపల్లిగూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త మండలంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠ శాల సౌత్ ఆములూరు నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమం ఆడు దాం ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరిగింది. పై కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తోటపల్లి గూడూరు మండలం ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ గ్రామంలోని యు వతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, పై టోర్నమెంట్‌లో వాలీబాల్ కబడ్డీ, ఖోఖో, క్రికెట్ షటిల్ మొత్తం ఐదు క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఇవి గ్రామ సచివాలయం స్థాయి మండల స్థాయి నియో జకవర్గ స్థాయి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో జరుగుతాయని, పై టోర్నమెంట్లో 15 సంవత్సరాలు పైబడిన వారందరూ పాల్గొనవచ్చని, నవంబర్ 23 నుండి డిసెంబర్ 13 వరకు ఆటలలో పాల్గొనేవారు వారి గ్రామ సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అహ్మద్ భాషా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో క్రీడలు నిర్వహించడం వలన గ్రామ యువతలో ఉత్సాహంతో పాటు ఆరోగ్యపరిరక్షణ కూడా కలుగుతుంనది తెలియజేశారు. అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన చెన్నపల్లిపాలెం ఉన్నత పాఠశాల కోడూరు గురుకుల పాఠశాల ఫిజికల్ డైరక్టర్లు వి.నాగరాజు, కే.మౌనిక డిసెంబర్ 15 నుం డి జరిగే క్రీడలు ఎలా నిర్వహించాలి క్రీడల యొక్క నియమాలను గ్రామ వాలంటీర్లకు, సచివాలయ సిబ్బం దికి వివరించారు. పై కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ ఆములూరు పంచాయతీ సెక్రటరీ సీహెచ్ విజయ దుర్గ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ క్రీడలను విజయవంతం చేయాలని తెలియజేశారు. పై కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్లుపైకి చేరిన సాగర్ జలాలు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు

తోటపల్లిగూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త మండలంలోని చింతోపు గ్రామంలో ఇరిగేషన్ కాలువ పూడిక తీయకపోవడంతో కోడూరు కాలువ గుండా విడుదల చేసిన సాగర్ జలాలు రోడ్లపైకి రావడంతో సమీపంలోని చింతోపు దళితవాడ, ఇతర కాలనీలోని ఇళ్లకు నీళ్లు ప్రవేశించి కుటుంబీకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలకు తవ్వకుండా నీటిని వదలడంతో రోడ్లపై నీళ్లు నిలిచి కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్లు గుంటలు పడి దెబ్బతింటున్నాయి. డిసెంబర్ నెలలో వర్షాలు ఎక్కువ ఉండటంతో రోడ్లపై నిలిచిన నీళ్ల కారణంగా రోడ్లు దెబ్బతింటాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సౌత్ ఆములూరు విలుకానిపల్లి వద్ద కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. కోడూరు పోయే మార్గంలో పీడీ కండ్రిక వద్ద గల ఇరిగేషన్ వంతెన ఇరుకు కావడంతో వాహనాలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఇరిగేషన్ ఆర్‌అండ్‌బి శాఖలు ప్రత్యక్ష పరిశీలన చేసి కాలువలలో పూడిక తీసి రోడ్లపైకి నీళ్లు రాకుండా చూడటంతో పాటు రహదారులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

వరిగొండ - 2పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే

తోటపల్లిగూడూరు, డిసెంబర్ 1, ప్రభాత వార్త మండలంలోని వరిగొండ బీట్-2 సచివాలయంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ఆ గ్రామ నాయకులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు జిల్లా మాజీ విజయ డెయిరి చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జి తలమంచి సురేం ద్రబాబు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

తోటపల్లిగూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త మండలంలోని నరుకూరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శిరీష రాణి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆర్‌బీకే వ్యవసాయ సహాయకులు నిరీషా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ వరిలో ఎరువుల యాజమాన్యం గురించి సభ్యులకు వివరించారు. సాధారణంగా ఎకరానికి వరిలో ఎరువులు నత్రజని 48 కిలోలు భాస్వరం, 24 కిలోలు పొటాష్ 16 కిలోలు వాడాలి. అయితే రైతులు వివిధ రకాల కాంబినేషన్‌లో రైతులు రసాయనక ఎరువులు వాడుతుంటారు. సూపర్ ఫాస్ఫేట్ వేసే రైతుల దమ్ములో ఎకరానికి 150 కిలోల సూపర్ పాస్ఫేట్, యూరియా 105 కిలోల మూడు సార్లు, పొటాష్ 26 కిలోలు దమ్ములో సగం మిగతా సంగం చిరుపొట్ట దశలో వేసుకోవాలి, డీఏపీ వేసే రైతులు డీఏపీ దమ్ములో ఎకరానికి 50 కిలోలు, 85 కిలోలు యూరియా, 26 కిలోలు పొటాష్ పైన చెప్పిన ప్రకారం వేసుకోవాలి. 20:20 వేసే రైతులు ఎకరానికి 8 0 కిలోలు దమ్ములో, 70 కిలోలు యూరియా సూపర్‌పాస్ఫేట్‌లో 50 కిలోలు వేసుకోవాలి, మూడు 19:19:19, వేసే రైతులు 85 కిలోలు దమ్ములో వేసుకోవాలి, యూరియా 70 కిలోలు వాడాలి, సూపర్ 50 కిలోలు వేయాలి, 10:26:26 వాడే రైతులు ఎకరాకు 60 కిలోలు దమ్ములో, యూరియా 90 కిలోలు వాడాలి. ఎరువులు వాడేటప్పుడు జాగ్రత్తలు, ఎరువులు వాడే రైతులు యూరియా మూడు దఫాలుగా వేసుకోవాలి, పొటాష్ దమ్ములోను పైపాటుగా వేసుకోవాలి, సూపర్, డీఏపీ 20-20, మూడు 19:19లు, 17:17:17, 10:26:26 ఎరువులను దమ్ములోనే వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శిరీష రాణి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లోనూ ఎరువులు తగినంత ఉన్నాయని, ఎరువు కూడా ఇబ్బంది పడే దానికి అవకాశం లేదని తెలియజేశారు. ఏమైనా విత్తనాలు గాని, ఎరువులు గాని కావాలంటే ముందుగా తెలిపితే తెప్పిస్తామన్నారు.

ఆదరణ కేంద్రానికి నిత్యావసర వస్తువులు వితరణ చేసిన కావలి రెడ్‌క్రాస్

బిట్రగుంట, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా బోగోలు మండలం ముంగమూరులో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న ఎయిడ్స్ రోగుల ఆదరణ కేంద్రానికి శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, హెచ్ఐవికి గురయ్యే ప్రమాదం వున్నవారు, ఎయిడ్స్ వల్ల తమ వారిని కోల్పోయిన బాధితులకు హెచ్ఐవిపై అవగాహన కల్పించాలన్నారు.ప్రపంచంలో వచ్చిన మహమ్మారీలు పరిమిత కాలంలోనే పెను విధ్వంసం సృష్టించి ఆ తర్వాత అంతం అవుతుంటాయన్నారు. కానీ ఎయిడ్స్ మాత్రం అలా కాదన్నారు. గత 40 ఏళ్లుగా ఇప్పటికీ ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అల్లం శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, రాజశేఖర్, ప్రసాద్, ప్రణీత్, పద్మావతి, ఆదరణ కేంద్రం నిర్వాహకులు డాక్టర్ సింహాద్రిరావు, భవాని దంపతులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపు పట్ల టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

చేజర్ల,డిసెంబర్1,ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనర్సా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన చేజర్లలో విలేకర్లతో మాట్లాడుతూ ఓటు అనేది ప్రజల ప్రాథమిక హక్కు అని కనీసం దాన్ని కూడా సద్వినియోగం చేసుకోనీయకుండా అక్ర మంగా వైసిపి నాయకులు ఓట్లు తొలగిస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు , సాను భూతిపరుల ఓట్లను తొలగించే కుట్రకు వైసిపి తెలరలేపిందన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలే ధ్యేయంగా చేసు కొని వాలంటీర్ వ్యవస్థ ద్వారా వివరాలు సేకరించుకొని స్థానిక వైసిపి నాయకులతో ఓట్లను తీసివేసే విధంగా కుట్రలు పన్నుతున్నారన్నారు. కావున టిడిపి శ్రేణులు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో వారి ట్లతోపాటు టిడిపి సానుభూతిపరుల ఓట్లను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి ఓట్లు, బదుల్ఎంట్రీ లను గుర్తించాలన్నారు.ఓటు లేనివారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని బిఎల్ఒలను కోరారు .ఈనెల 8తేదీలోపు చేర్పులు మార్పులకు సంబంధించి దరఖాస్తులను అధికారులకు ఇవ్వాలన్నారు. మరో మూడు నెలల్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఎన్నికల్లో ఎలాగూ గెలవలేమని ఒక నిర్ణయానికి వచ్చిన వైసిపి ఇప్పుడు అడ్డదారులు వెతుక్కుంటుందన్నారు. తాడేపల్లి నివాసం నుండి విచ్చన ఆదేశాల మేరకు నాయకులు కార్యకర్తలుయు ఇలా కుటి ప్రయత్నాలు చేస్తు న్నారన్నారు. వైసిపి పాలన చేపట్టిన తర్వాత రాష్ట్రం అన్ని విధాలుగా వ్యవస్థలు నాశనమయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని గెలిపించుకొని నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మండల ప్రజలు ఉందని లక్ష్మీనర్సా రెడ్డి తెలిపారు.

పల్లవోలులోఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే

మర్రిపాడు, డిసెంబర్1,ప్రభాతవార్త : పల్లవోలు సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పల్లవోలు సచివాలయ పరిధిలో వచ్చిన 14.50కోట్ల రూపాయల నిధులను వివరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరిరంచారు. ఈకార్యక్రమంలో మండలాలధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు , ఇఒపిఆర్‌డి మస్తాన్షఆన్, వైసిపి మండల కన్వీనర్ బిర్రా సుబ్బిరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు చండ్రా నారాయణస్వామి, గంగినేని రవీంద్రబాబు, పొంగూరు సుధాకర్, సర్పంచ్ బిల్లుపాటి రమాదేవి, సచచివాలయం కన్వీనర్లు బోయపాటినాగేశ్వరరావ్, ఎస్.కె.గౌసుబాషా, ఆర్.హజరత్తయ్య, పెగళ్ళపాడు సర్పంచ్ చెవుల శ్రీనివాసులు, బిసి నాయకులు నాగరాజు, సోషల్ మీడియా అన్వర్ ,పంచాయతీ కార్యదర్శిమహేష్, సచివాలయ సిబ్బంద , గృహసారథులుల, వాలంటీర్లు, లలబ్ధిదారులు, స్థానిక వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనక్షన్లు పంపీణి

కలువాయి డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రధానమంత్రి ఉజ్వలాయోజన పథకం లబ్దిదారులకు ఉచిత గ్యాస్ కనక్షన్లు పంపీణి కార్యక్రమాన్ని శుక్రవారం కలువాయిలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి వెంకటగిరి నియోజకవర్గ సయన్వయకర్త ఎస్ఎస్ఆర్‌నాయుడు ,పార్టీ మండల ప్రెసిడెంట్ జి.మల్లి కార్జుననాయుడు,గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు మేకపాటి వెంకట నరసారెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

కలువాయి డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కలువాయి శివసాయి డిగ్రీ కళాశాల,మండల ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆద్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్‌పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక శివ సాయి కళాశాల నుండి ఎయిడ్స్‌పై తీసుకోవల్సిన సూచనలు, నినాదాలతో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీశివసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిఫల్ జి.నరేంద్రకుమార్,టి శ్రీనివాసులు,ఎన్ఎస్ఎస్ యూనిట్ పిఒ ఆర్ సుబ్రమణ్యం,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా

దళిత శంఖారావానికి తరలివెళ్లిన కావలి టిడిపి ఎస్సీ సెల్ నేతలు

కావలి, డిసెంబరు 1 ప్రభాతవార్త నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని జిపిఆర్ కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన దళిత శంఖారావం కార్యక్రమానికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి నియోజకవర్గంలోని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కావలి టిడిపి కార్యాలయం నుండి ఎస్సీ సెల్ నేతలు వాహనాలలో నెల్లూరుకు బయలు దేరారు. వైసిపి రాక్షస ప్రభుత్వంపై పోరాడి టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా నేతలు తెలిపారు. దళితుల ఐక్యత వర్ధిల్లాలి, తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

ప్రభుత్వ వైద్యశాలకు వీల్‌చేర్ బహుకరణ

బుచ్చి డిసెంబర్ 1 ప్రభాతవార్త బుచ్చిరెడ్డి పాళెం లోని ప్రభుత్వ వైద్యశాలకు దొడ్ల కోదండరామిరెడ్డి వీల్‌చేర్ బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పొన్నలూరు సునీలా,సింహాద్రి బెంగుళూరు వారు ఈ వీల్ చైరు వైద్యశాలకు బహుకరించారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలకు సంబందించి తన వంతు సహాయంగా అనేక వస్తువులు బహుకరించినట్లు ఆయన తెలిపారు.సూపర్నెంట్ డాక్టర్ పద్మ జా,డాక్టర్ సిరా జ్ఖానమ్,హెడ్‌నర్సు అరుణమ్మ కొదండరా మిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి ఆర్ఎస్ఆర్ విద్యార్థుల వితరణ

బిట్రగుంట, డిసెంబరు 1 ప్రభాతవార్త బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరా మి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్, రోట్రాక్ట్ విద్యార్థిని, విద్యార్థులు వరల్డ్ ఎయిడ్స్‌డేని పురస్కరించుకొని ముంగమూరు ఎయిడ్స్ ఆదరణ కేంద్రానికి శుక్రవారం ర్యాలీగా వెళ్లారు. ఆదరణ కేంద్రంలో ఎయిడ్స్ బాధి తులకు విద్యార్థులు సుమారు 9 వేల రూపాయలు బియ్యం, కందిఎ ్పప్పు, ఇడ్లీ రవ్వ, పండ్లు, ఇతర తిను బండారాలు వితరణ చేశారు. ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని నినాదాలు చేస్తూ హైవే వెంబడి లారీ డ్రైవర్లను చైతన్యపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. ఎన్.రెడ్డి, కావలి రోట్రాక్ట్ సభ్యులు గోపీకృష్ణ. ఎ.రమేష్‌రెడ్డి, ఎన్.రవికుమార్, వెంకట సుబ్బయ్య, డాక్టర్ మాల్యాద్రిరెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎ స్ వాలంటీర్లు, రోట్రాక్ట్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పసుపు, కుంకుమ, జాకెట్లు పంపిణీ చేసిన తిరివీధి

కావలి, డిసెంబరు 1 ప్రభాతవార్త కావలి పట్టణ 20వ వార్డులో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని,వైసిపి నాయకులను మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్ తన స్వగృహానికి ఆహ్వానం పలికారు. మేళతాళాలు, భారీ బాణాసంచా శబ్దాలు, పూల వర్షం మధ్య వారికి స్వాగతం పలికారు. అనంతరం ఒక అన్నగా తిరివీధి ప్రసాద్ పట్టణంలోని పొదుపు మహిళలకు, ఆర్‌పిలు వంద మందికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పసుపు,కుంకుమ, జాకెట్టు,పండ్లు ఒక సారె లాగాపంపిణీ చేశారు.ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమా ర్‌రెడ్డిని, వైసిపి నాయకులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరివీధి మాట్లాడుతూ కావలి పట్ట ణంలో ఆర్‌పిలు, పొదుపు మహిళలు ఎంతో కష్టపడుతున్నారని కార్తీక మాసం కావడంతో వారికి పసుపు, కుంకుమ, జాకెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం చేసిన సంయుక్త సేవా సంస్థ

కావలి రూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రకాశం జిల్లాకు చెందిన మోట అశ్వని భర్త మోట శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన కాలనీలోని గిరిజనులకు శుక్రవారం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో దాత మోట అశ్వని కుమారుడు మోట శ్రీకుమార్, గంగపట్నం సురేంద్రలు పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అశ్వని మాట్లాడుతూ తన భర్త శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా వుందని తెలిపారు.నా కుమారుడు ఉద్యోగరీత్యా కావలి పట్టణంలో వుంటున్నాడని కావున పట్టణంలో అనేక రకాలైన సేవలను కొనసాగించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదల ఆకలి తీర్చిన దాతలు మోట అశ్వని, శ్రీకుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కోవూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని 43 అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు-నేడు రెండవ దశ కింద 38 లక్షల నిధులతో మరమ్మతులకు మంజూరు అయ్యాయని వీటికి సంబంధించిన పను ల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక ఉండాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లుతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మంజూరైన నిధులు పూర్తిస్థాయిలో ఉపయోగపడే విధంగా చేపట్టా లన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన నయమ నిబంధనలకు లోబడి పనులు సాగాలన్నారు. ప్రతి కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మంజూరైన నిధులు ఒక వేళ సరిపోకపోతే దానికి సంబంధించిన అంఛనాలు తయారు చేసి తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ఎస్ఎస్ఏ ఏఈ ప్రవీణ్ పలు సూచనలు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్నలక్ష్మి, ప్రమీల ఉన్నారు.

రాష్ట్రంలో అందరు జగనే మాకు కావాలి అంటున్నారు

జలదంకి,డిశంబర్1,ప్రభాతవార్త:నేడు రాష్ట్ర ప్రజలు జగనన్నే మళ్ళీ,మళ్ళీ కావాలని అంటున్నారని ఉదయగిరి నియోజకవర్గ వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు.జలదంకి మండలం బ్రాహ్మణక్రాక సచివాలయ ఆవరణలో శుక్రవారం ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ సుధాకర్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేకపాటి ముఖ్యఅతిదిగ పాల్గొన్నారు.ముందుగ పంచాయతీ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు ఖర్చుచేసిన నిధులు వివరాలతో కూడిన పలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్టాడుతు ఈప్రోగ్రామ్ ఏర్పాటుచేయక పోయినా నవరత్నాలతో జగనన్న చేసిన అభివృద్ధి సంక్షేమ పదకాల అబ్దితోనే అందరు ఆయన మళ్ళీ కావాలని కోరుకుంటున్నది సుస్పష్టమని తెలిపారు.ఇంతకు ముందు ఏముఖ్యమంత్రి చేయని పాలన జగనన్న అందిస్తున్నారని దీంతో ప్రజల గుండెల్లో మన సి.ఎం చెరగని ముద్రవేసుకున్నారని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో తప్పక అండగ నిలిచి మరోమారు పట్టంకట్టేందుకు సిద్దంగ వున్నారని వివరించారు.కావలి మాజీ శాసనసభ్యుడు,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రేస్‌పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి సలహాదారు వంటేరు వేణుగోపాలరెడ్డి జగనన్న పాలనగూర్చి కొనియాడారు.అయితే వాలంటీర్ వ్యవస్తకు శ్రీకారంచుట్టి ప్రభుత్వ పదకాలు అర్హులందరికి అందిస్తున్న వైనం మంచిగ వున్న మాబ్రాహ్మణక్రాక పంచాయతీలో ఈదఫా వాలంటీర్ల వల్ల నష్టం వాటిల్ల నుందని ఆయన స్పష్టంచేశారు.ఎందుకంటే గతంలో ఓనేత ఇక్కడ పార్టీవర్గాలు చేబూని తన అనుయూలను దాదాపు 70మందిని నియమించుకున్నాడని అయితే ఆయన ప్రస్తుతం టిడిపిలోకి వెళ్ళడంతో వాలంటీర్లు ఆయన సూచించినట్లు మసలుకొని వై.సి.పికి నష్టంచేయబోతున్నారని సంచలన ప్రకటన చేశారు..నియోజకవర్గ ఎం.ఎల్.ఎ మేకపాటి చంద్రశేఖరరెడ్డికి పంచాయతీ సమస్యలు విన్నవించి ప్రాదేయపడ్డామని ఆయన చేసింది సూన్యమని వివరించారు.పంచాయతీ పరిదిలోని తొమ్మిదోమైలు నుంచి రోడ్ గుంతలుపడి అద్వాన్నంగ వుందని దాని బాగుకోసం రాజమోహన్‌రెడ్డి చొరవతీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,జట్‌పిటి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ,పార్టీ జిల్లా ప్రచారకమిటి కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,జలదంకి సొసైటి అద్యక్షుడు రవిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,నేతలు రావి ప్రసాద్‌నాయుడు,కోర్సిపాటి రామిరెడ్డి,గుర్రం జగ్గయ్యనాయుడు,వంటేరు లక్ష్మీనరసారెడ్డి,శ్రీనాద్‌రెడ్డి,తదితర నేతలు ఎంపిడిఒ శింగయ్య,పంచాయతీ కార్యదర్శి నీరజ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ

కోవూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జగనన్న గోరుముదనద పథకం కింద మండలంలోని అనిన ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వంట పాత్రలను గశుక్రవారం ఆయా పాంశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి -2 చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం మంచి ఎద్దేశంతో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు నాణ్యత కలిగి ఈ వంట పాత్రలను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీటన్నింటిని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఒక రిజిస్టర్‌లో నమోదు చేసి అనంతరం ఏజెన్సీలకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, సీఆర్‌పీ ఉషా, తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే

కోవూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త : పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని నేతలు పేర్కొన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమం సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన నేత ఆయనే అన్నారు. ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలను అందజేయడమే కాకుండా గ్రామాల్లో ప్రజల ముంగిటికే మెరుగైన వైద్యసేవలు అందించేలా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి కేవలం 23 సీట్లు మాత్రమే వచ్చాయని, రానున్న ఎన్నికల్లో అవి కూడా కనుమరుగై పోతాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ఈ రాష్ట్రానికి మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం వందల కొద్దీ వాగ్దానాలు చేసి ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా లక్షల కోట్లు అప్పు పెట్టి వెళ్లిందన్నారు. ఇటువంటి సమయంలో ముఖ్యమంత్రిగా బాధ్యత స్వీకరించిన జగన్‌మోహన్‌రెడ్డి లోటు బడ్జెట్‌లో ఉన్నా కరోనా కారణంగా ఆర్థిక సంక్షభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి ఏపీలో తలసరి ఆదాయాన్ని గత ప్రభుత్వ పాలనలో 17వ స్థానంలో ఉండగా ప్రస్తుతం దానిని 9వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ముఖ్యంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ఇంటి ముంగిటికే పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి దీంతో పాటు వైఎస్సార్ పీపుల్స్ క్లినిక్‌లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి ఆరోగ్య, సంక్షోభ కార్యక్రమాలు ప్రజల ముంగిటికే తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో పింఛన్ కోసం గంటల తరబడి ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ప్రతి నెల1వ తేదినే వేకువజామునే ఇంటి తలుపు తట్టి పథకాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 87 శాతం మంది కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు గతంలో గెలిచిన శాసనసభ్యులు అనంతరం ఏనాడు కూడా ఇంటింటికీ వెళ్లిన దాఖలాలు లేవన్నారు. అటువంటి దానిని తిరగరాసి గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం ద్వారా ఏయే పథకాలు అందిచారో వారికి వివరించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టాం ్నారు కోవూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మండల పీర్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ శ్రీవాణి, మండల సేవాదళ్ అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, వైసీపీ నేతలు అల్లం రాజా, పుల్లయ్య, జానా గౌడ్, శ్రీనివాసులురెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, గంగవరం ఉప సర్పంచ్ మోషా, ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, సుజనీ, జొన్నవాడ దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యులు సుప్రజా, మండల వైసీపీ కన్వీనర్ ప్రసాద్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎయిడ్స్‌వ్యాధిపై అప్రమత్తత అవసరం

నెల్లూరు,డిసెంబరు1 ప్రభాతవార్త-విద్య ఎయిడ్స్‌వ్యాధిపై అందరికి అవగాహనతోపాటూ అప్రమత్తత అవసరమని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి,డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్‌వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని స్థానిక డికె జూనియర్ కళాశాలలో ఎయిడ్ వ్యాధిపైఅవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతో దూరం చేయవచ్చన్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుండే దీనిపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ఈ వ్యాధి లక్షణాలు, అపోహలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిరర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిఈఓ మధుబాబు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రవీంద్రబాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిని కరుణకుమారి,ప్రసన్న, భాతది, సిబ్బంది వెంకటేశ్వర్లు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులను మోసం చేసిన వైసీపీ

నెల్లూరు డిసెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ ఆర్యవైశ్యులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదని, వైసీపీ మాజీమంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అనడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దర్శి హరికృష్ణ విమర్శించాడు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో హరికృష్ణ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎలాంటి సంక్షేమ పథకాలను ఈ వైసీపీ ప్రభుత్వం అందించలేదన్నారు. శ్రీనివాస్ జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నాడని, వాస్తవం తెలుసుకుని నీకు దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశాడు. విజయవాడ దుర్గాఘాట్‌లో ఆర్యవైశ్యులు కార్తీకవన సమారాధన వ్రతాలు చేసుకుంటుంటే అడ్డుఎ ్డటం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఆర్యవైశ్యులకు న్యాయం జరిగిందంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమైందన్నారు. ఆర్యవైశ్యుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.30కోట్లు నిధులు విడుదల చేసిన ఘనుడు చంద్రబాబునాయుడన్నారు. ఆర్యవైశ్య కురువృద్ధుడు కొణిజేటి రోశయ్య మరణిస్తే ఆయనకి నివాళులర్పించలేని దుస్థితి మీ వైసీపీ పార్టీదని ఆయన మండిపడ్డాడు. ఇష్టమొచ్చినట్లు కారుకూతలు కూస్తున్న వెల్లంపల్లికి విజయవాడలో అమ్మవారి గుడిలో దమ్ముంటే వైసీపీ తమకోసం ఏమి చేసిందో చర్చకు రావాలని బహిరంగ సవాల్ చేశారు. ఈ సమావేశంలో మెంటా వీరబ్రహ్మం, గుప్తా, అబ్బాయినాయుడు, మునీర్, మీరామొహిద్దీన్, పుడమాల రమేష్, గ్రంధి శ్రీనివాస్, మిర్చి రవి, ఎంసి సుబ్రమణ్యం, శ్రావణచంద్ర, నారా శ్రీనివాసులునాయుడు, సుధాకర్‌చౌదరి, రంగమన్నారు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ ఎయిడ్స్‌డే ర్యాలీ

బుచ్చి డిసెంబర్ 1 ప్రభాతవార్త నారాయణపురం ప్రాధమిక పాఠశాలలో వరల్డ్ ఎయిడ్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం జిల్లా అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎయిడ్స్‌ని అక్వైర్డ్ ఇమ్యునోడెఫిషియేన్సీ సండ్రోమ్ అంటారని ఆయన తెలిపారు. ఎయిడ్స్ ప్రమాదకరమే కానీ మరణం కాదని అన్నారు. ప్రతి ఒక్కరు ఎయిడ్స్ గురించి అవగాహన కలిగివుండాలని అన్నా రు.ఈ కార్య క్రమంలో తుమ్మల కల్పన, గోవర్ధన్, రామారావు, వెంకయ్య, పేరెంట్స్ కమీటి సభ్యులు, విద్యార్థులు స్వయం సహాయక గ్రూప్ సభ్యు లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు కిట్లు సిద్ధం

కోవూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త : కోవూరు మండలంలో ఈ నెల 10వ తేది నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన అన్ని రకాల కిట్లు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయి. ఇపనపటికే ఈ పోటీలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ అన్ని గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఈ ఆడుదాం ఆంధ్రకు శ్రీకారం చుట్టింది. డిసెంబర్ 3వ తేది లోగా ఆసక్తిగల క్రీడాకారులు తమ తమ పేర్లను ఆయా సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు.

జగనన్న గోరుముద్దలో నిర్దేశించిన ప్రమాణాలు తప్పనిసరి

కోవూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అంతజేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఎంఈవో-2 చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకంలో వినూత్న మార్పుకు శ్రీకారం చుట్టి విద్యార్థుల కొరకు ప్రత్యేక మెనూను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధ్యాహ్న పథకం ఏజెన్సీలు ఈ మెనూను సక్రమంగా అమలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడే పరిస్థితి లేదన్నారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

కొనసాగుతున్న అయ్యప్పల అన్నప్రసాద వితరణ

కోవూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త : కోవూరులోని నాగవరపమ్మ దేవస్థానంలో కార్తీకమాస పర్వదినం సందర్భంగా ప్రారంభమైన అయ్యప్పల అన్నప్రసాద కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో మల్లికార్జున్‌రెడ్డి, వారి మిత్రబృందం ప్రత్యేకంగా చొరవ తీసుకుని దాల సహ కారంతో ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తున్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో రుత్విక్కులు శేఖర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శుక్రవారం ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగాహజరత్‌రెడ్డి, లక్ష్మిదంపతులు వ్యవహరించారు.

ఉదయగిరి అటవీ ప్రాంతంలో డ్రోన్ ద్వారా విత్తనాలు

ఉదయగిరి,డిశంబర్1,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో రేంజ్ ఆఫీసర్ తుమ్మల ఉమా మహేశ్వర్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుబ్బా కోల్డ్ స్టోరేజ్ యొక్క కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ కింద అవర్ సీడ్ అవర్ ప్లానెట్ చొరవతో విత్తనాల ఉత్పత్తి సంస్థ సింజంరా సహకారంతో వినూత్నమైనడ్రోన్ టెక్నాలనీ ఉపయోగించి అటవీ నిర్మూలన చేయబడిన ప్రదేశాల్లో సీడ్ బాల్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఉదయగిరి ఈస్ట్ బీట్‌లో అటవీకరణ కార్యక్రమం జిల్లా అటవీ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.కమ్యునిటీ ఆధారిత ప్రాజెక్టు సీడ్‌బాల్స్ సృష్టిద్వారా సీతాఫలం ,నేరే డు,కుంకుడు,చింత,ఉసిరి తదితర జాతులను విత్తనీకరించి గ్రామస్తులను ఆర్థికంగా బలోపేతం చేయుటకు దోహదపడుతుందని తెలిపారు.ఉదయగిరి రేంజ్‌లో మొదటి విడతగా నాలుగు బ్లాక్‌లలో సుమారు 100హెక్టార్లలో డ్రోన్ ద్వారా విత్తనాలు చల్లే కార్యక్రమాన్ని రాబోయే నాలుగు రోజుల్లో చేపట్టబోతున్నామని తెలిపారు.ఉదయగిరి పట్టణం చుట్టూ ఉన్న అటవీప్రాంతం గుబ్బా కోల్డ్‌స్టోరేజ్ వారి ప్రభావవంతమైన అటవీ ప్రయత్నాల ద్వారా పర్యావరణ సుస్థిరత వారి నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.ఈ ప్రయత్నం పర్యావరణ శ్రేయస్సును పోషించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.శ్రీనివా సులు, హోమ్‌ప్రకాష్,లక్ష్మీప్రసన్న,వెంకటేశ్వర్లు,మరియు గుబ్బా సంస్థకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో బిఎస్‌పీ రాజకీయ సమావేశం

ఉదయగిరి,డిశంబర్1,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస

రైతుకు వెన్నుముక జగన్‌మోహన్‌రెడ్డి

- ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చి డిసెంబర్ 1 ప్రభాతవార్త రైతుల శ్రేయస్సుకోరే ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని అంబేద్కర్ భవనంలో రైతులకు పట్టాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు దేశానికి వెన్నుముక అని అంటారు.కాని రైతులకు వెన్నుముక జగన్‌మోహన్‌రెడ్డి అని అయన అభివర్ణించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినే ఒక చరిత్ర అని ప్రశంసించారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి చుక్కల భూముల సమస్యను పరిష్కరించి రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించారు.2 లక్షల 6వేల 171 ఎక్కరాలు చుక్కల భూములకు రైతులకు పరిపూర్ణమైన రెవిన్యూ హక్కును కలించారని అన్నారు.నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 43 వేల 271 ఎకరాలు,కోవూరు నియోజకవర్గంలో 2673 ఎకరాలు,బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 230 ఎకరాలు చుక్కల భూముల నుండి తొలగించి రైతులకు పరిపూర్ణమైన హక్కును కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.అసైన్‌మెంట్ భూములు చేసుకుంటున్న రైతులకు పూర్తి హక్కును కల్పిస్తు పట్టాలు అందజేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అసైన్‌మెంట్ భూములకు పట్టాలు వస్తాయని ఎప్పుడైనా ఊహించారా అని ఆయన ప్రశ్నించారు.కొంతమంది పగటి వేషగాళ్ళు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాలలోకి వస్తున్నారు వారిని ఒక్కసారి గమనించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా, మతాలకు అతీతంగా,కులాలకు అతీతంగా 2 లక్షల 50 వేల కోట్లు సంక్షేమపథకాలకు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కొంతమంది డబ్బులు కట్టలు తీసుకొని వస్తున్నారు.వారి వద్ద డబ్బులు తీసుకొని ప్యాను గుర్తుకు ఓటు వేయాలని అన్నారు.ప్రజలు తెలివిగలవారు చంద్రబాబు కు,పవన్‌కళ్యాణ్‌కి గుణపాఠం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 125 మంది రైతులకు పట్టాలు పంపిణి చేశారు.అలాగే వాలింటరీలకు నియామకపత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, తహసిల్దారు సుధీర్ ,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిడిఒ పెంచలశ్యామ్, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మేనకూరు సీతారామిరెడ్డి, ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు యానాదిరెడ్డి,షేక్ షకిలాబేగం,రాచూరు సత్యనారాయణ,మోర్ల మురళీ,మోర్ల భరత్, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, కౌన్సిలర్లు మోర్ల జయంతి, బిట్రగుంట ప్రమీలమ్మ, చెల్లాయపాళెం వెంకయ్య,తమ్మిరెడ్డిమల్లికార్జునరెడ్డి, రత్నం, రేబాల నాయ కులు నాగసుబ్బారెడ్డి,కృష్ణారెడ్డి,దయాకర్‌రెడ్డి, వవ్వేరు నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,మినగల్లు నాయకులు నా గిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి,రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి,నాగాయగుంట సర్పంచ్ రాజశేఖర్,వైసిపినాయకులు, సచివాలయం సిబ్బంది,వాలింటరీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం సామాజిక తనిఖీలు

కావలి రూరల్, డిసెంబరు 1 ప్రభాతవార్త కావలి మండలంలోని గ్రామ పంచాయతీలలో 2022 నవంబరు 14వ తేది నుండి ఈ ఏడాది నవంబరు 30వ తేది వరకు జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం సామాజిక తనిఖీలు శుక్రవారం కావలి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ప్రిసైడింగ్ అధికారిణి, అడిషినల్ పిడి పి.సుజాత ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సంవత్సరంలో కావలి మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో పనులకు సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి పి.సుజాత మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ మృదుల, విజిలెన్స్ అధికారి సురేష్‌బాబు, అంబూర్స్‌మెన్ వెంకటరెడ్డి, ఇఇ వేణుగోపాల్, ఎంపిడివో కృష్ణమోహన్, జెడ్పీటీసీ, టిఎలు, బిఇపి, ఎఫ్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక శుక్రవారం పూజలు

కోవూరు, డిసెంబరు 1 ప్రభాత వార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమే త మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే శుక్రవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను చేపట్టారు.ఈ సందర్భంగా మహిళా భక్తులుకార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, సంపూర్ణమ్మ, భక్తులు ఉన్నారు.

డికెలో అలరించిన ఆర్ట్స్ ఎగ్జిబిషన్

నెల్లూరు,డిసెంబరు1 ప్రభాతవార్త-విద్య శుక్రవారం నగరంలోని స్థానిక డికె జూనియర్ కళాశాలలో సిజిటీ విద్యార్థినులచే ప్రదర్శించబడిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ చూపరులను విశేషంగా అలరించింది. ఈ ఎగ్జిబిషన్‌లో డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్ బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు,డివిఈఓ లు ముఖ్యతిథిలుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐఓ శ్రీనివాసులు మాట్లాడుతు వ్యర్థ పదార్థాలనుండి సృజనాత్మకతతో తమ విద్యార్థులుఈ పెయింటింగ్స్‌ను రూపొందించటం సంతోషదాయకమన్నారు. ప్రోత్సహిస్తే ఇటువంటి అద్భుతాలను మరెన్నో అద్భుతాలను సృష్టిస్తారన్నారు. అంతరం విద్యార్థినిలను ఆయన అభినందించారు. లిప్టాన్ ఆర్ట్స్ ద్వారా రాజస్థాన్ ప్రజల సంస్కృతిని ప్రతిభంబించిన విధానం, మండలా ఆర్ట్స్ ద్వారా సనాతన భారతీయ సంస్కృతిని ప్రదర్శించిన కళా కండాలు ప్రదర్శనకే తలమానికింగా నిలిచాయి. గ్లాస్ పెయింటింగ్, పోంబోస్ట్ ఆర్ట్స్, జూట్ ఆర్ట్స్ వంటివి అలరించాయి. ఈ కార్యక్రమంలో సిబ్బంది పూర్ణచంద్ర కుమారి, కృష్ణతులసి, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

వింజమూరు,డిసెంబర్1,ప్రభాతవార్త : ఎయిడ్స్ పట్ల అందరూ అవగాహన కలిగి ఎయిడ్స్ వ్యాధిని తరిమికొడదామని చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వింజమూరు పాత హాస్పిటల వద్ద పిహెచ్‌సి సిబ్బంది అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధిని తరిమి కొట్టాలని నినాదాలు చేశారు.ఈసందర్భంగా సిహెచ్ఓ గిరికుమారి మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రాణాంతకవ్యాధి అని ఈ మహమ్మారికి ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా వైద్యానికి ఆసుపత్రికి వెళ్ళిన సమయాల్లో కొత్త సిరంజ్‌లు , స్టెరిలైజేషన్ చేసిన నీడిల్స్‌ను మాత్రమే వినియో గించాలన్నారు. రక్తపరీక్షల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇతర వైరస్ లు పరిమిత కాలాల్లో కల్లోలాలు సృష్టిస్తాయి కానీ ఎయిడ్స్ జీవితకాలపు సంక్రమ వ్యాధి అన్నారు. హెచ్ఐవి సోకిన వారి కుటుంబాలు నిరంతర చికిత్సతో అప్పుడప్పుడు తలెత్తే అనారోగ్యాలతో ఆర్థికంగా కష్టాల పాలవుతుంటారన్నారు. వ్యాది సోకిన వారు చికిత్స పొందకుంటే మరణిస్తారన్నారు. హెచ్ఐవి క్రిమి ప్రధానంగా లైంగికంగా వ్యాప్తి చెందుతుందన్నారు. అన్ని సంక్రమిక వ్యాధుల వలనే హెచ్ఐవి వ్యాప్తికి అవగాహన లేనితనం , ఆరోగ్య వైద్యసదుపాయాల కొరత ముఖ్య కారణమన్నారు. కావున ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటేశ్వర్లు , సూపర్‌వైజర్ ఝాన్సీ, వెంకటరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు మాళవిక, విజయలక్ష్మి, ఉష, శ్రీలక్ష్మి, మానస, సునీత, నాగమల్లీశ్వరి, ఆశకార్యకర్తలు విజయలక్ష్మి, జయలక్ష్మి, కృష్ణకుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్‌లో ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

నెల్లూరు, డిసెంబరు1 ప్రభాతవార్త-విద్య నెల్లూరు రూరల్ మండలం నుండి నెల్లూరు నగరానికి వచ్చే రోడ్లతోపాటూ నెల్లూరు కేంద్రం నుండి వివిధ పల్లెటూరులకు వెళ్లే దారులు పూర్తిగా ధ్వంసమైయ్యాయయని వీటిని తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని తెగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు వినతి పత్రాన్ని ఆయన ఆర్‌అండ్‌బి ఎస్సీకి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతు నెల్లూరు రూరల్ పరిదిలోని కేశవులు నగర్, వేదాయపాలెం మెయిన్‌రోడ్డు, అపోలో సెంటర్ నుండి హైవేకి వెళ్లే అప్రోచ్‌రోడ్డు లు పూర్తిగా ధ్వంసం అయి అటుగా వెల్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికే అనేక సందర్భంగా ప్రయాణీకులు ప్రమాదాలకు గుర్తి అయిన సంద ర్భాలు కోకోల్లలని తెలిపారు. కోట్ల రూపాయలు తెచ్చి రూరల్ ప్రాంతాన్ని సుందరంగా తీర్ధి దిద్దుతున్నామని బాకాలు ఊదుతున్న వైకాపా నాయకులను ఈ అధ్వానపు రోడ్లు కనపడక పోవటం విచారకరమన్నారు. అభివృద్ధి అనేది మాటల్లో చెప్పేది కాదని, చేతల్లో చేసి చూపేదన్నారు. ఈ సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని, అప్పటికి సమస్యలు అలాగే ఉంటే తెలుగుదేశం, జనసేన, స్థానిక ప్రజలతో భారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులతోపాటూ జనసేన నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రంలో పుష్కలంగా ఎరువులు

సైదాపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త సైదాపురం మండలంలో ఉన్న 19 రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావాల్సిన ఎరువులు కొరత లేకుండా పుష్కలంగా నిల్వలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని పాలూరు, రాజుపాలెం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని ఆమె శుక్రవారం తనిఖీ చేసి కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు వేసిన పంటకు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రంలో ఈ పంట నమోదు చేసుకోవాలని, దీంతో ప్రభుత్వ అందించే పథకాలు పొందవచ్చని తెలిపారు. నత్రజని సంబంధిత ఎరువులకు మోతాదుకు మించి వేయరాదని సూచనలు ఇచ్చారు. వైసీపీ నాయకులు చెమిర్తి శ్రీనివాసులురాజు, రైతులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో లోక్‌అదాలత్

బిట్రగుంట, డిసెంబరు 1 ప్రభాతవార్త బోగోలు మండలం ముంగమూరు ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ ఆదేశాల మేరకు కావలి మండల లోక్‌అదాలత్ లీగల్ మెంబర్ ఐ.సాయిప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మానసిక పిల్లలకు, ఎయిడ్స్ రోగులకు కొన్ని చట్టాలను గురించి వివరించారు. వ్యాధులు సంక్రమించినప్పుడు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, ఆహార అలవాట్లు కలిగి వుండాలని తెలిపారు. ప్రభుత్వం అందించే అన్ని అవకాశాలు అందుకొని బాధితులు ఆరోగ్యంగా వుండాలన్నారు. ఈ సందర్భంగా అదాలత్ ద్వారా పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్ర నిర్వాహకులు సింహాద్రి, భవానీలు, లోక్‌అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణ మన చేతుల్లోనే ఉంది

కావలి, డిసెంబరు 1 ప్రభాతవార్త ఎయిడ్స్ నివారణ మన చేతుల్లోనే వుందని ఐయంఎ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఐయంఎ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావులు తెలిపారు. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్‌డే సందర్భంగా ఉమెన్ డాక్టర్స్ వింగ్, కావలి రెడ్‌క్రాస్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక, టీమ్ సేవియర్స్, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల సహకారంతో కావలి పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం కూడలి వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు శుక్రవారం ఎయిడ్స్‌పై అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ కె.సుబ్బారావులు మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణపై అవగాహన పెంచుకొని సమాజాన్ని రక్షించుకోవాలేగానీ,లేనిపోని అపోహలు పెంచుకొని సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదని తెలిపారు.ఎయిడ్స్ వ్యాధిని స్క్రీనింగ్ పద్ధతిలో కనుగొని సకాలంలో వైద్యం అందిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందన్నారు. స్క్రీనింగ్, వైద్యం కావలి ఏరియా హాస్పిటల్ నందు ఉచితంగా అందిస్తారన్నారు. సురక్షితమైన సెక్స్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎయిడ్స్ సోకిన వ్యక్తిని ద్వేషించకుండా వారికి తగిన సహాయాన్ని, అవగాహన కల్పించి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఐయంఎ సెక్రటరీ డాక్టర్ వి.గోపి, ట్రజరర్ డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ మంచిగంటి రామస్వామి, డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ మనోహర్‌బాబు, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ సరళదేవి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్ నాయుడు, జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, హరినాథ్‌రెడ్డి, టీం సేవియర్స్ సభ్యులు, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, జమీర్, మొగల్ సలీంబేగ్, మాల కొండయ్య, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాగ్దానాల పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్న టిడిపి

కావలి, డిసెంబరు 1 ప్రభాతవార్త ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేయడం తెలుగుదేశం పార్టీకి, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు అలవాటు అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 20వ వార్డులో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని వార్డులోని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. వార్డు ఇన్‌చార్జ్ విన్సెంట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి భారీ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి మోసం చేయడం అలవాటు అని విమర్శించారు. అయితే రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నా, కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి మాట తప్పని, మడమ తిప్పని నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా 20వ వార్డు ప్రజలు అండగా వుంటారని వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వార్డులోనే కాకుండా కావలి నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాని సంతోషంగా చెప్పడం చాలా ఆనందంగా వుందన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు తిరివీధిప్రసాద్, పొనుగోటి అనూరాధ,కనమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి శ్రీనివాసులు,కుందుర్తి కామయ్య,మండలి కృష్ణారావు,పాడేటి థామస్,రాయపాటి దిలీప్,యిర్మియా ప్రభాకర్,ప్రమోద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25వేల దొంగ ఓట్లు

నెల్లూరు డిసెంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం నగర నియోజకవర్గంలో 25వేల దొంగ ఓట్లను గుర్తించామని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం భాగంగా, 11వ డివిజనులో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో డబుల్ ఎంట్రీలో ఉన్నాయన్నారు. అధికారులు చాలావరకు సరిచేశారన్నారు. అయితే 9వేల 800ఓట్లు డబుల్ ఎంట్రీలు ఉన్నాయన్నారు. ఓటర్ వెరిఫికేషన్‌కు వచ్చే టీడీపీ నేతలపై దాడులకు పాల్పడడం సరికాదన్నారు. ఈ వ్యవహారంలో వైసీపీ నేతలు చెబితే పోలీసులు టీడీపీ నేతలను అరెస్టు చేయడం ఎంతవరకు సబబన్నారు. పార్టీవాళ్లు ఓటర్ వెరిఫికేషన్ చేయకూడదని చట్టంలో ఎక్కడ లేదన్నారు. చట్టం తెలుసుకుని మాట్లాడాలన్నారు. రఫ్‌గా మాట్లాడడం మాకు వచ్చన్నారు. టీడీపీ నేతలపై జరుగుతున్న దాడులపై జిల్లా అధికార యంత్రాంగానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగురాయిపురంలో వైఏపినీడ్స్ సిఎం జగన్

కలువాయి డిసెంబర్ 1 ప్రభాతవార్త మండలంలోని తెలుగురాయిపురం సచివాలయం పరిధిలో వైఏఫి నీడ్స్ సిఎం జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయంలో అర్హులకు ప్రభుత్వం అందించిన సంక్షేమపథకాల జాబితాను ఆవిష్కరించారు. గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం లబ్దిదారులకు సంక్షేమపథకాల ద్వారా పొందిన లబ్దిని కరపత్రాల ద్వారా వారికి అందజేశారు. అనంతరం జడ్‌పిటిసి మాట్లాడుతు కులం,మతం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమపథకాల ద్వారా వారికి చేయూత నిచ్చారని ప్రతి పేదవాడు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఆసరాగా నిలిచిన ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని రాబోయే ఎన్నికలలో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్.లక్ష్మీదేవి,సర్పంచ్ వద్దిబోయిన రమణమ్మ,ఎంపిటిసి వద్దిబోయిన ప్రభావతి, పార్టీ సీనియర్‌నాయకులు వద్ది బోయిన పెద చెంచురెడ్డి,చిన చెంచురెడ్డి,ఎంపిడిఒ గోవర్ధన్,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

కావలి, డిసెంబరు 1 ప్రభాతవార్త కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ఒంగోలు మాజీ ఎంపి, ఎమ్మెస్సార్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ కావలి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వారు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి తొలుత మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని, అలాగే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబరు 1వ తేది రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుబ్బరామిరెడ్డి ఆశయ సాధనలో, ఆయన బాటలో విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. సుబ్బరామిరెడ్డి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. చదువు పూర్తి చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజంలో మంచి స్థానంలో నిలబడటమే సుబ్బరామిరెడ్డికి మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,సిబ్బంది, రెడ్‌క్రాస్ సిబ్బంది, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వహక్కులతో రైతన్నల కళ్ళలో ఆనందం నింపిన జగనన్న

వరికుంటపాడు,డిసెంబర్ 1,ప్రభాతవార్త : ఎన్నో సంవత్సరాలుగా అసైన్‌మెంట్ పట్టాలు పొందిన రైతన్నలకు సర్వహక్కులు కల్పించి కళ్ళలో ఆనందాన్ని నేడు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నింపారని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించిన శాశ్వత భూహక్కు కల్పించే ధృవీకరణ ప్రతాల పంపిణీ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 22 రెవిన్యూ గ్రామాల పరిధిలో 1768 మందికి 3608.83 ఎకరాల భూమికి సర్వహక్కులు కల్పించి,ప్రతి ఒక్కరి జీవితాల్లో జగనన్న వెలుగులు నింపారనీ కొనియాడారు.అలాగే జగనన్న సురక్ష,జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యాక్రమాలతో ప్రజల వద్దకే అధికారులను,వైద్యసిబ్బందిని పంపి సేవలందించిన ఘనత వైకాపా కే దక్కుతుందన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు నేరుగా ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు అందించిన వారు లేరని,అది జగనన్న కే సాధ్యం అయిందనీ ప్రసంసల వర్షం కురిపించారు.రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ సీట్లలో వైకాపా ను గెలిపించి,జగనన్న కు గిఫ్ట్‌గా ఇవ్వాలని ప్రజలను కోరారు అనంతరం తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున సమన్వయకర్తను పూలమాలలు,శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాడు పడుతున్న జగనన్న తిరిగి ముఖ్యమంత్రిగా,ఉదయగిరి శాసన సభ్యుడుగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలిపించుకొవాలని పిలుపునిచ్చారు.అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం న